
# కార్డుముక్క



కార్డుముక్క టేబిల్ మీద తల్ల క్రిందలుగా పడుకునివుంది. అక్షరాలన్నీ కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. కోటు గభాలున చేతుల్లోంచి లాగేశాడు. ఉత్తరాన్ని రెండు చేతుల్లోకి తీసుకున్నాడు. ఆ అక్షరాలన్నీ సుశీల పళ్ళవరసలాగ కనిపిస్తున్నాయి. సుశీల యెంత ముద్దుపేరు అనుకున్నాడు. ఆ ఉత్తరం చదివేస్తుంటే సుశీల మాట్లాడుతున్నట్లే వుంది. తన సాహసం అంతమొందే పరిస్థితుల్లో సుశీల తన సొత్తు అయిపోయే అవకాశం వచ్చిందని సంతోషపడ్డాడు.

కాని తన తల్లితండ్రులు, చెల్లెలి కుటుంబం హఠాత్తుగా వచ్చి వ్రాలుతారని ఎన్నడైనా అనుకున్నాడా! ఏ మాత్రం పసికట్టినా సుశీలను రమ్మనమని వుత్తరం వ్రాసేవాడేనా! సుశీల యెన్ని గుండెలతో వస్తానని వ్రాస్తుంది. అందులో కార్డు ముక్క. అదీను ఇంటి అడ్రసుకు. మధుకు కాళ్ళు చేతులు తడబడుతున్నాయి. రాత్రే ఘర్షణ అయింది కూడా. తాను పెళ్ళి చేసుకోనని మంకు పట్టు పట్టాడు. తండ్రీ గట్టిగానే అడగాలసిన వేమిటో అడిగేశాడు.

'ఈ బస్తీలో చేరేదీ, పెళ్ళి చేసుకోను పెళ్ళి చేసుకోను అంటూ కూర్చొనేదీ, నాకు తెలిసేదేమిటి ఈ వేషాలన్నీ నలుగుర్లో మంచి అనిపించుకోవాలి. చదువుకున్నందుకు ఆ మాత్రం జ్ఞానం వుండాలి.' తండ్రి ఖచ్చితంగా అన్న యీ మాటల్లో అంతరార్థం మధు హృదయాన్ని కొట్టినట్లయింది. సుశీల విషయం తన తండ్రికి తెలుసా అని అనుమానపడ్డాడు కూడా మధు. పైగా యీ నాటి వుత్తరం వచ్చింది. అందరూ ఇంట్లోనేవున్నారు. ఇంట్లో ఎవ్వరూ చూడకుండా యీ వుత్తరం యీ టేబిల్ మీదికి యెట్లా వచ్చిపడింది? ఇప్పుడందరికీ తెలిసిం దన్నమాట. ఇక ఏం చెయ్యాలి. రావద్దని టెలిగ్రాం యివ్వటమా! టెలిగ్రాం యెవరి కిచ్చేటట్లు? ఆ టెలిగ్రాం కూడా యీ వుత్తరం మాదిరిగానే పడరాని వాళ్ళ చేతుల్లో పడితే! స్టేషనుకు వెళ్ళి అమాంతంగా యే హోటలులోనో దించేస్తే! ఈ వుత్తరం చూశాక నాన్న స్టేషనుకు రాకుండా వుంటాడా! నాన్న కనక స్టేషనుకు వస్తే సుశీలతో మాట్లాడటం యెట్లా! పోనీ యెదురువెళ్ళి ప్రక్క స్టేషనులో కలుసుకుంటే! ఇప్పుడు రైలెక్కడుంది? గది నాలుగు వైపుల పిచ్చివాడు తిరిగినట్లు తిరుగుతున్నాడు.

'మధూ...' పిలుపు వినిపించింది లోపల్నుంచి. మధు వులిక్కి పడ్డాడు. ఉత్తరాన్ని చేతనయినంత చిన్నదాన్ని చేసేసి హృదయం దగ్గరగావున్న చొక్కా జేబులో దాచుకున్నాడు. గదివైపుకే వస్తున్నట్లు అడుగుల చప్పుడు వినిపిస్తోంది. మధు శరీరం మొద్దు బారిపోతోంది.

'చిన్నా... అట్లా నుంచున్నావే... పిలుస్తుంటే... వినపడే దూ' తండ్రి గట్టిగానే గదమాయించాడు.

బలవంతాన తండ్రి వైపునకు తిరిగాడు మధు. తండ్రిని ఒక్కసారిగా చూడలేక పోయాడు.

ఉరిమాడు తండ్రి కళ్ళు రెండూ తిప్పుతూ.

మధుకు హృదయంలోంచి గజగజ వణుకు ప్రారంభమయింది.

శ్రీ ఇసుకపల్లి
లక్ష్మీనరసింహశాస్త్రి

'ఉత్తరం వచ్చింది...' తండ్రి చెప్పటం పూర్తి కాకమునుపే మధు చేతిలో కర్చీఫు అమాంతంగా జారిపోయింది.

తండ్రి ఆశ్చర్యపోతూ చూశాడు మధు వైపునకు.

'భోజనానికి వేళాపాళా లేదూ. ఆరోగ్యం కాపాడుకోవటం చేతకాక పోయిన తర్వాత యెంత చదివితే యేం? వేళకు యింత భోజనానికన్నా రాకపోతే యెట్లాగురా. అన్నం పెట్టాను రా... తర్వాత సావకాశంగా మాట్లాడుకోవచ్చుగాని...' తల్లి, మధును గట్టిగా పిలిచింది.

ఆ సమయంలో తల్లి పిలుపు మధుకు యెంతో సహాయం చేసినట్లయింది. అన్నం ముందర కూర్చున్నాడు మధు. తల్లి వడ్డిస్తోంది.

"అబ్బాయీ... మీ నాన్నగారు అంటూంటే యేమేమో అనుకున్నాను ఇవ్వాళ వుత్తరం చూస్తేకాని..."

'అమ్మా! అవన్నీ అనవసరం. అందరికీ తెలిసిపోయినతర్వాత యింకా దాపరికం దేనికి! నే నేమీ హత్య చెయ్యటం లేదు. మోసం చెయ్యటం లేదు. నా పెళ్ళి విషయంలో నాకు సంపూర్ణ అధికారాలు యివ్వమంటున్నా. అంతేనా, రేపు కష్టమో సుఖమో అనుభవించేది నేను. బాధ్యత వహించుకునే వాడికి నిర్ణయించుకునే అధికారం వుండటంలో తప్పేం లేదు...' మధు గుక్క తిప్పుకోకుండా అనేస్తున్నాడు యేవేవో.

ఏమి టా ధోరణి. నీ యిష్టం వచ్చినట్లే కానీ ఇప్పుడు యెవరు కాదన్నారట. పెద్ద వాళ్ళం మేము వున్నాం కాబట్టి, నీ మంచి కోరి చెబుతాం. వింటే విన్న వాళ్ళల్లో జత. వినకపోతే విననని వాళ్ళల్లో జత.. అంతే...' తల్లి మామూలు ధోరణిలోనే అనేసింది.

అన్నం ముందర యింకా యే మాటలకూ అవకాశం యివ్వలేదు మధు. బైటకొచ్చేసి నిలబడంగానే తండ్రి తన వైపుకే చూస్తున్నాడు. మధు చకచకా గదిలోకి వెళ్ళి తలుపు బిగించేశాడు.

'ఏమిటి అన్నయ్యా తలుపు వేసేస్తున్నావు...' వసంత అతి నాజూకుగా నవ్వుతూ అడిగింది.

మధు వసంత మొహంలోకి ఒక్కసారిగా చూసి 'ఇక్కడ నువ్వేం చేస్తున్నావు...' అంటూ విసుగ్గా తలుపులు రెండూ బార్లగా తీసేశాడు. వసంత ఆ మంచంమీదకూర్చుని యేదో కుట్టుకుంటోంది. వసంత అక్కడినించి కదిలే ధోరణి కనిపించటం లేదు. ఇప్పటికే మధు రెండు మూడు సార్లు ముందుకు వచ్చాడు. లోపల ఆవేదన ఆపుకోలేక పోతున్నాడు.

బాగా దగ్గరకు వచ్చేసి 'వసంతా... నాన్న వుత్తరం చూశాడా...'

''నేను కూడా చూశా అన్నయ్యా...

మధు నోట మాటలేదు.

'అన్నయ్యా, అమ్మకు కూడా నాన్న ఉత్తరం చూపెట్టాడు....'

మధు కళ్ళు కూడా కదలటం లేదు.

మూడు దెబ్బలు కొట్టింది గోడ గడియారం. మధు ఉలిక్కి పడ్డాడు.

'అన్నయ్యా...5-30 బండికి...'వసంతనవ్వింది.

మధు బుర్రలో వేడివేడి ఆలోచనలు గిర్రున తిరగటం మొదలు పెట్టింది.

'వసంతా ఒక్క పని చేసి పెడతావూ...' మధు అదుర్దాకు అంతులేదు.

'ఏం లేదు... ఏంలేదు...' వంకె నుంచి కోటు లాగేశాడు. గభాలున అలమర తలుపు తీసేశాడు. జేబులోకి ఏవో కాగితాలు కుక్కేశాడు. ఒక్క అంగలో వాకిట్లోకి దూకేశాడు.



తండ్రి ఆశ్చర్యపోతూ చూశాడు

"మధూ మధూ..." వెనకనుంచి తండ్రి రెండు కేకలు పెట్టాడు. ఆ కేకలు వినపడకుండా వుండాలని ఇంకా వరుగెత్తుతున్నాడు మధు.

మధుకు అంతా అయోమయంగావుంది. తాను స్టేషనుకు వెళ్ళాలి. తండ్రి స్టేషనుకునస్తాడు. సుశీల స్టేషన్లో దిగుతుంది. ఇక ఆలోచనకుకూడా యెక్కువ శ్రమ లేదు. తన తండ్రి స్టేషనుకు వస్తాడు కాబట్టి తనను గుర్తుపట్టకుండా డ్రస్సులో మార్పుతెచ్చుకోవాలని నల్లద్దాల కళ్ళజోడు, తలకాయ కనిపించనంత టోపీగా పెట్టుకుని స్టేషనుకు బయులుదేరాడు. అప్పటికి సుశీలకు తాను వచ్చానని యెట్లాచెప్పటమా అనే ప్రశ్నకు సమాధానం దొరకనే దొరకలేదు.

గణగణ గంట మ్రోగింది. గజగజ మధు వణికిపోయాడు. మధుతండ్రి ప్లాట్‌ఫారంమీద అటూయిటూ తిరుగుతున్నాడు. రైలు గబాలునవచ్చి స్టేషనో ఆగేసింది. హడావిడిగా చాలామంది దిగుతున్నారు రైలు పెట్టెల్లోంచి. పెట్టెల్లోకి యెక్కటానికి ఆదురాగా ప్రయత్నం చేస్తున్నారు కొంతమంది. మధు తండ్రి గబగబ అడుగులు వేసుకుంటూ ఒక పెట్టెదగ్గరకు వెళ్ళి నిలబడ్డాడు.

'నమస్కారమండి...'

"ఆఁ... నమస్కారం... వచ్చారా... మీకు వుత్తరం అందిందో లేదో అని నాకు అనుమానం...మావాళ్ళు వుత్తరం వెయ్యమంటే రాత్రి ఎప్పుడో వేశానని చెప్పాడు...

"నాకు మధ్యాహ్నమే అందిందిలెండి... అంతా కులాసా..." ఇద్దరూ మెల్లగా స్టేషను గేటువైపు వడుస్తూన్నారు.

మధు తేరిపారచూస్తున్నాడు అటుయిటు.ఆ మూల నుంచి సుశీల తత్తరబిత్తరగా చూస్తోంది. ఎక్కడా మధు కనిపించటంలేదు. మధుకు అప్పుడే సుశీల కనిపించింది. సుశీలను గట్టిగా పిలుద్దామంటే యెవరైనా వింటారని భయం. తన డ్రస్సుతీసేస్తే, తండ్రి గుర్తుపట్టేస్తాడు. డ్రస్సు తియ్యకపోతే సుశీల గుర్తుపట్టలేదు. సందిగ్ధావస్థలోపడి తన్నుకుపోతున్నాడు మధు. ఎట్లాగైనా ధైర్యంచేసి మధు సుశీలవైపునకు వెళ్ళుతున్నాడు. సుశీల అతిగాభరాగా చకచక స్టేషను గేటువైపునకు నడుస్తోంది. తనతండ్రిదగ్గరకు సుశీల వెళుతూవుండటం వలన యెంత డ్రస్సులో వున్నా, మధుకుమాత్రంఅటువెళ్ళే ధైర్యం లేకపోయింది.మధు తండ్రి,రంగారావు యిద్దరు గేటుకు కొంచెందూరంలో వుండగానే, సుశీల అక్కడేనిలబడి ప్లాటుఫారంఅంతా కలయచూస్తోంది.

హఠాత్తుగా సుశీలా అంటూ ప్రక్కనే శబ్దం వినిపించింది. రంగారావును చూసేప్పటికి సుశీలకు గుండె ఆగినంత పనయింది. ప్రతిమలాగ నిలబడిపోయింది రంగారావువైపు చూస్తూ. రంగారావుకు ఏమీ అర్థంకాలేదు.

"ఏమిటి... ఇక్కడికి వచ్చావు..." రంగారావు మొదటి ప్రశ్న.

'సుశీలకు తెప్పరిల్లటానికి యే విధమైన సావకాశం లేదు. అయినా మనస్సు కుదటపరచుకుంది.

"...మామయ్యా...నిన్నెంత వెదికినా కనిపించలేదు. నేమా యీ రైల్లోనే వస్తున్నా..."

రంగారావుకు యింకా అర్థంకావటంలేదు.

"చివరికి అమ్మేమో నీతో కూడా వెళ్ళమన్నది. స్టేషనుకు వచ్చేటప్పటికి నువ్వెక్కడా కనిపించలేదు. దిగంగానే నీకోసమే యిదంతా వెదుకుతున్నాను...." తడుముకోకుండా అనేసింది సుశీల.

"ఘనకార్యమే చేశావు.... వద్దామనుకున్నదానివి ముందర వస్తేయేం.రైలుకదిలేవేళకు రావాలేమిటి..."

మధు తండ్రి తేరిపార చూశాడు. సుశీల మొహం చిటచిట లాడించింది. కొంచెం దూరాన్నుంచి చూస్తున్న మధుకు వళ్ళంతా కంపరం యెత్తిపోయింది. బుర్ర వేడెక్కిపోయింది. వాళ్ళు ముగ్గురూ యెక్కిన గుర్రపుబండికంటె తానే ముందరగా ఇంటికి వెళ్ళాడు.

"స్టేషనునుంచేనా..." తల్లి ఆదుర్దాగా అడిగింది.

సమాధానం చెప్పకుండానే గదిలోకి వెళ్ళిపోబోతున్నాడు మధు.

"మామయ్యా నీకు మధ్యాహ్నమే వుత్తరంవచ్చింది. పోస్టుమేన్ నా కిచ్చాడు.నేను నీ టేబుల్ మీద పెట్టేశా తీసుకున్నావా..." లలి అడిగాడు.

(మిగతా 6వ పేజీలో)

''అన్నయ్యా! నన్ను వదిలేసి వెళ్ళిపోతున్నయ్యా!'' లోపల్నుంచి రతును తారాజువ్వల్లే లేచింది.

''వెంటవస్తారు మంతలిస్తారు — ఓహో — నిం[illegible]ప్రేమ—ఈయనగారి కొక్కడికే ఉంది ప్రేమ— మరింకెవ్వరికీ విశ్వాసం కాదు.'' అన్నది.

''అందుకేనా యేమిటి అట్లా బాధలో?'' అన్నాడు కోపంగా రంగడు.

''నూకాలా—ఆ కోసం — నే నేం చేశానని — నా బ్రతుకంతా యింత హీనమై పోయిందా?'' అని రాగాలు మొదలెట్టింది.

''నోరు ముయ్యిరా రంగా — నీదేమి పోయేనా నువ్వు'' అన్నాడు రామనాథం లోపలికి పోతూ. రంగడు తగ్గిపోయాడు. తన అన్న ఏనాడు యింతగా మాట అనలేదు!...''నా కీ వదిన వద్దు'' అని గొణిగాడు. ''నీ కీ తల్లి వద్దురా బాబూ!'' అన్నాడు వెళ్ళిపోతున్న వదినతో!

కాస్సేపటికి నౌకరొకడు వచ్చి, ''బాబూ! భోజనానికి రమ్మంటున్నారు...'' అన్నాడు రంగనాథంతో.

''నాకు ఆకలిగా లేదని చెప్పు.''

నౌకరు వెళ్ళాడు. తరువాత మళ్ళీ ఏ పిలుపూ లేదు. పావుగంట గడిచాక రామనాథం భోంచేసి వచ్చాడు.

''ఏంరా — వాళ్ళే వ్వయ్యాల్లో వేసి, ఇంత అన్నం తినవా ఏమిటిరా?'' అన్నాడు. అందులో ఏమాత్రమూ సానుభూతి, జాలనా కనుపించలేదు రంగడికి. సమాధానం [illegible] లేదు. ఓ క్షణం చూసి—''వెధవ పుర్రరింపూ'' అని లోపలికి పోయాడు రామనాథం.

ఆ చీకట్లో అలాగే రంగడు కూచుని వున్నాడు. వూరికే కూచోలేదు — ఆలోచిస్తున్నాడు. ఆ ఆలోచనల్లో తన అన్నా, పాత కళ్యాణి వదినా, ఈ కొత్త వసుధవదినా — తనూ—రవణా — అందరూ మెదిలారు. అందరి వ్యక్తిత్వాలనూ ఆలోచిస్తూ కూచున్నాడు. ఈ ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ—ఇంట్లోంచి నవ్వులు వినిపించినై. అవి పడకగదిలోంచి వస్తున్నవని — అవి అన్నయ్యా వదినలవే నని తెల్సుకోటానికి ఆ ఆలోచనలు అభ్యంతరం పెట్టలేదు. ఆ ఆలోచనల్లోంచి బయటపడ్డాడు! వదిన యింకా పకపకమని నవ్వుతూనే వుంది. ...అనుకోకుండా రంగడి ఒళ్ళు పటపటలాడినై! కుర్రాడు ఏమై పోతాడో అన్న ఆలోచనకూడా లేకుండా ఈయనగారికి ఆ సరసాలూ, నవ్వులూ ఏమిటి? —ఎందుకా ఆయన పెళ్ళి చేసుకున్నది! ...చేసుకున్నా ఇంతగా భార్య మోజులో పడిపోవాలా?—రంగనాథానికి ఒకటి అర్థమయింది— ఈ నరకంలో యింకో క్షణం వుండకూడదు. నా పొయిశక్కుల్లా కష్టపడి రవణను పెంచుతాను'' అనుకున్నాడు...

* * *

తెల్లవారేసరికి రంగనాథమూ, రవణా కనుపించలేదని వూరు వూరంతా చెప్పుకున్నది!

★

# ★ కాలిముక్క ★

(16 వ పేజి తరువాయి)

(16 వ పేజి తరువాయి)

రుమాలుతో క్షణం కళ్ళొత్తుకుండా చూసి మధు గదిలోకి వెళ్ళిపోయాడు. పరుపు మీదవేసుకుని, మొహం అంతా దిండుతో కప్పేసుకున్నాడు.

గుర్రపుబండీ వాకిట్లోకొచ్చి ఆగింది.

వసంత నవ్వుకుంటూ తల్లిదగ్గరకు వెళ్ళింది.

ముగ్గురూ లోపలికి వచ్చేశారు. మధుతల్లి, తండ్రి యేవేవిటో మాట్లాడుకుంటున్నారు. చివాలున మధు లేచి తలుపు ప్రక్కన తిరిగ్గా నిలబడ్డాడు.

'...ఆ అమ్మాయినికూడా తీసుకువచ్చారు. ఆయన పెళ్ళికూతురు మేనమామ. పిల్లాడువచ్చి చూస్తే దేముంటి. పిల్లనే తీసుకువస్తానని తీసుకువచ్చారు... అన్నాడు మధు తండ్రి.

మధు ఒక్కగంతులోవెళ్ళి పరుపుమీద వాలాడు. దిండును గట్టిగా హృదయంమీదికి హత్తుకున్నాడు.

''అసలే మనవాడు సుతారం వినటంలేదు. అందులో పెళ్ళి పిల్లాణ్ణి చూడటానికి వచ్చిందంటే యింకా వాడేమన్నా వింటాడా...'' అంటూ తల్లి పెదిమ విరుస్తూ సమాధానంగా అన్నది.

తండ్రి కసురుకున్నాడు ప్రతివానికీ నువ్వేనో అంటూ వుంటావని.

ఇక్కడ సుశీల పని ఉక్కిరి బిక్కిరి అయిపోతూంది. తాను యేం చేయాలో ఎట్లా ప్రవర్తించాలో యేమీ అర్థం కావటం లేదు. స్టేషన్లో అయితే యెట్లా గోట్లా యేదో సమాధానం చెప్పి అసలు విషయాన్నే కప్పివేసింది. తన మేనమామకు తానుకూడా ఒప్పుకుని వచ్చినట్లే అర్థమయింది. తీరా ఏం సంబంధానికి ఒప్పుకోమంటే ఏం చెయ్యాలి. యేదైనా అవకాశం తీసుకుని సాగిపోదామా. అది పిరికితనమే అవుతుంది. తానంత ధైర్యంగా యింటినుంచి వచ్చి యిక్కడ పిరికిదానిలాగ ప్రవర్తించడం చాలా అవమానమని సుశీల బాధపడుతోంది. ఏ ఆలోచనా తట్టడం లేదు. ముచ్చెమటలు పోసినాయి. ఇక్కడ ఒప్పుకుని పెళ్ళి సమయానికి యేదో ఉపాయం పన్నవచ్చులే అంటూ మనస్సు కొంచెం కొంచెంగా సమాధాన పడుతోంది.

రంగారావుకు, సుశీల కంటే యెక్కువ భయంగా వుంది. స్టేషన్లో సుశీల చెప్పిన మాటలన్నీ నమ్మినట్లు ప్రవర్తించినా తనకు అనుమానం లేకపోలేదు. సుశీల యీ సంబంధానికి ఒప్పుకుంటుందని అంత కంటే ధైర్యం లేదు. తీరా ఆ సమయానికి అల్లరిపాలై పడిపోవాలేమోనని భయపడిపోతున్నాడు. సుశీలతో అవీ, యివీ చెప్పి నచ్చచెబుదామంటే, అంత సులభంగా ఒప్పుకునే మనిషి కాదని రంగారావుకు బాగా తెలుసు. ఎట్లా జరిగేదో అట్లా జరుగుతుందని చేసేదిలేక ధైర్య తోరణిలో వుండిపోయాడు.

మధు తండ్రి సావకాశంచేసి గదిలోకి వెళ్ళాడు. మధు దగ్గరకు. తల్లి, కూతురు, మధు యేం చెబుతాడో అని ఆదుర్దాగా చూస్తున్నారు.

'ఒరేయ్ ఒక్కమాట విను. నేను నీకు చెడు చెప్పను. నీ మంచికే యే మాట చెప్పినా నా మాట విను...' తండ్రి సాత్విక ధోరణిలో సాగించాడు ఉపోద్ఘాతాన్ని.

'నాన్నా... నే నేనో ఆవేశంలో యేమేమో అన్నా నేమోగాని, నువ్వు చెప్పిన దానికి వ్యతిరేకంగా యెన్నడూ చెయ్యనునాన్నా నీ యిష్టమే నా యిష్టం... నువ్వేది చెబితే అదే చేస్తాను....' ఎంతో వినయంగా మధు అన్నాడు.

'మధూ...' తండ్రి కళ్ళల్లో నీళ్ళు నిలువుకోలేక పోయాయి.

'అమ్మా...అన్నయ్య మంచివాడే...'అన్నది వసంత.

''హాసి సంగతి నాకు చెలిదటే...' మధు తల్లి

'కాస్త సావిట్లోకి రా...' మధు తండ్రి.

మధు సావిట్లోకి వచ్చేశాడు. రంగారావు, సుశీల చెరొక కుర్చీలో కూర్చుని వున్నారు. మధు తండ్రి ఇంకొక కుర్చీలో కూర్చున్నాడు. మధు తల్లి, వసంత చాపమీద కూర్చున్నారు. మధు నాల్గిద్దరి ప్రక్కనే కుర్చీలో కూర్చొని వున్నాడు. అందరూ కూడా ఒక్క క్షణం సేపు అట్లా వుండిపోయారు.

రంగారావుకు గుండె దడ యెక్కువయిపోయింది. సుశీల వైపునకు చూద్దామని యెంత ప్రయత్నించినా సాధ్యం కావటంలేదు.

మధు తండ్రే కల్పించుకుని, ''రంగారావుగారూ'' అన్నాడు. రంగారావుకు మరింత సంకటం పరిస్థితి ఏర్పడింది. 'సుశీల' అంటలోయి ఆగేశాడు.

'నువ్వు అట్లా కూర్చోవటం యేమీ బాగా లేదు, ఒకసారి యిటు వైపుకు తిరుగు నా మాట విను...' అంటూ బుజ్జగించినట్లు చెబుతున్నాడు.

పట్టు బలవంతాన సుశీల మధువైపునకు తిరిగింది. తాను అనుకోకుండానే సుశీల కళ్ళు మధుమీదపడ్డాయి. సుశీల తన కళ్ళను నమ్మలేకపోయింది. కళ్ళు నులుపుకుని మళ్ళీ జాగ్రత్తగా మధువైపునకు చూసింది. తన హృదయం దడదడ కొట్టుకుంటున్నట్లనిపించింది.

'మా... మ... య్యా... నాకు యిష్టమే...' అన్నది సుశీల తనుముకోకుండా.

'ఆ...' అంటూ ఆశ్చర్యంగా సుశీల ముఖంలోకి చూశాడు రంగారావు. మధు ఎవ్వరికీ తెలీకుండా తన జేబులో వున్న కాలిముక్కను ఒక్కసారి తప్పి చూసుకున్నాడు.

★